# Ekta Run Performed on Rashtriya Ekta Diwas

తేది:31.10.2019

భారత మాజీ ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతిని పురస్కరించుకుని ద్రావిడ విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సమైక్యతా పరుగు (ఏక్తా రన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు జెండా ఊపి సమైక్యతా పరుగను ప్రారంభించారు. గుడుపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి సమైక్యతా పరుగు నిర్వహణలో పాల్గొన్నారు. స్థానిక అగరం క్రాస్ నుండి భాషా భవన్ వరకు కొనసాగిన ఈ పరుగులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తికి గుర్తుగా అందరి చేతా జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ కులసచివులు ఆచార్య అనురాధ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.యస్.చిన్నరెడ్డయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వి.పళణి, డా.కేశవమూర్తి, డా.వి.గోపాల్, డా. మెర్సీజ్యోతి తదితరులు పాల్గొన్నారు.




DRAVIDIAN UNIVERSITY KUPPAM
National Service Scheme (NSS)
WELCOMES YOU TO
DRAVIDIAN UNIVERSITY KUPPAM
National Service Scheme (NSS)
WELCOMES YOU TO


DRAVIDIAN UNIVERSITY KUPPAM
National Service Scheme (NSS)
WELCOMES YOU TO
DRAVIDIAN UNIVERSITY KUPPAM
National Service Scheme (NSS)
WELCOMES YOU TO


ద్రావిడ విశ్వవిద్యాలయం
திராவிடப் பல்கலைக்கழகம்
DRAVIDIAN UNIVERSITY
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ
ദ്രാവിഡ സർവകലാശാല